## నిరుద్యోగ యువత శిక్షణ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలి



వర్ధన్నపేట, ఫిబ్రవరి 22(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్లో నిరుద్యోగ యువతకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం జిల్లా ఎంప్లాయిమెంట్ ఆధికారి మాధవి తెలిపిన వివరాల ప్రకారం ఎస్సీ, ఎస్టీ యువతీ యువకులకు వృత్తి నైపుణ్యం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలపై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు.నిరుద్యోగ యువతీ యువకులు తప్పని సరిగా ఎంప్లాయిమెంట్ కార్డు తీసుకోవాలని కోరారు. ఉద్యోగ అవకాశాల కోసం ప్రోత్సహిస్తూ ప్రవేశపెడుతున్న శిక్షణ కార్యక్రమాలను ప్రతీ నిరుద్యోగి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా జీవితానికి ఒక మార్గం ఏర్పడుతుంది సూచించారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న వారికి ఒక్కంటికి 1 బ్యాగు, 1 సర్టిఫికెట్ అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఎస్ఎస్ డైరెక్టర్ ఖాజా మసీదున్, ఏపిపిసి ప్రతినిధులు నసీర్ సిద్ధికి, కోటేష్, జిల్లా కోఆర్డినేటర్ షఫీ ఉర్రహ్మాన్, వర్ధన్నపేట 10వ వార్డ్ కౌన్సిలర్ తుమ్మల రవిందర్, 3వ వార్డు కౌన్సిలర్ కొండేటి అనిత సత్యం తదితరులు పాల్గొన్నారు.


## జోగంపల్లి మినీ మేడారం జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



శాయంపేట, ఫిబ్రవరి 22(జర్నలిస్ట్ వార్త):
భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండలం జోగంపల్లి గ్రామ శివారులో ప్రతీ రెండేళ్లకోసారి శ్రీ సమ్మక్క సారలమ్మ మినీ మేడారం సాగుతోంది. గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జాతరలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జాతరలో భక్తులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా వాటర్ బాటిల్లు అందించారు. జాతరలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును సందర్శించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని పలు శాఖల అధికారులను ఆదేశించారు.

## ఈ ఉపగ్రహం భూమి వైపు దూసుకొస్తోంది

.. ఇది ఎక్కడ పడనుంది?



రెండున్నర టన్నుల బరువున్న ఈఆర్ఎస్ ఉపగ్రహం (ఆర్ట్ వర్క్)ఓ యూరోపియన్ ఉపగ్రహం భూమి వైపు దూసుకొస్తోంది. ఇది బుధవారం భూ వాతావరణంలోకి ప్రవేశిస్తుందని అంచనా వేశారు.అంతరిక్షం నుంచి భూమి పర్యవేక్షణకు ఉపయోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో ఈ ఉపగ్రహం కీలక పాత్ర పోషించింది. దీని పేరు ఈఆర్ఎస్-2.2011లోనే ఈ ఉపగ్రహం పనిచేయడం ఆగిపోయింది. అప్పటి నుంచి ఇది భూమికి దగ్గరగా రాసాగింది. ఇది ఏ క్షణంలోనైనా నియంత్రణ కోల్పోయి భూవాతావరణంలోకి ప్రవేశించవచ్చని భావిస్తున్నారు.అయితే భూ ఉపరితలం చేరుకోకమునుపే ఇలాంటి ఉపగ్రహాలు దగ్ధమైపోతాయని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ తెలిపింది.

## మహారాష్ట్ర మాజీ సీఎం మనోహర్ జోషి కన్నుమూత

ముంబై: మహారాష్ట్రలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మనోహర్ జోషి (86) కన్నుమూశారు. రెండు రోజుల క్రితం గుండెపోటుతో ముంబైలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మనోహర్ తుదిశ్వాస విడిచారు.వివరాల ప్రకారం.. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మనోహర్ జోషి మృతిచెందారు. ముంబైలోని పీడీ హిందూజా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతిచెందారు. ఈరోజు మధ్యాహ్నం ముంబైలో మనోహర్ అంత్యక్రియలు జరగనున్నాయి. కాగా, గత ఏడాది మేలోనూ మెదడులో రక్తస్రావం కారణంగా ఆయన ఆసుపత్రిలో చేరారు. ఇక, ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు గురువారం సాయంత్రమే వైద్యులు తెలిపారు.
రాజకీయ ప్రస్థానం..
1937 డిసెంబర్ 2న నాంద్వీలో మనోహర్ జోషి జన్మించారు. విద్యాభ్యాసం మొత్తం ముంబైలోనే జరిగింది. తొలినాళ్లలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన మనోహర్ జోషి 1967లో రాజకీయాల్లోకి ప్రవేశించారు

## ఇతరులను కాంగ్రెస్ పార్టీలోకి రానివ్వద్దు

- అధికారం కోసం వచ్చేవారిని ఆహ్వానించరాదు
- మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేష్



ఐనవోలు, ఫిబ్రవరి 22(జర్నలిస్ట్ వార్త): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి శ్రమించి పనిచేసిన పార్టీ నేతలు అనేకులున్నారని ఐనవోలు మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేష్ ఓ ప్రకటన ద్వారా పేర్కొన్నారు. గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ నేతలు ఆయన ఆధ్వర్యంలో సమావేశమైనారు. ఈ సందర్భంగా మహేష్ తెలిపిన వివరాల మేరకు బీఆర్ఎస్ పార్టీ నుండీ కాంగ్రెస్ పార్టీలోకి కొంత మంది అధికారం కోసం వస్తున్నారని విమర్శించారు. ఇతర పార్టీలకు చెందిన వారిని కాంగ్రెస్ పార్టీలోకి రానివ్వద్దని శపథం చేశారు. గత పది సంవత్సరాల పాటు పదవులు అనుభవిస్తూ, అవకాశాన్ని కల్పించిన పార్టీ ఓడిపోయిన మరుక్షణం పార్టీ మారడం అవమానకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా ప్రతిపక్ష పార్టీ నేతలుగా అనునిత్యం 10 సంవత్సరాల కాలం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే పని చేశామన్నారు.
కాంగ్రెస్ పార్టీపై ఎలాంటి అభిమానం లేకుండా, కేవలం పదవుల కోసం మాత్రమే పార్టీలో చేరుతున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించరాదని విజ్ఞప్తి చేశారు. ఇతర పార్టీలకు చెందిన వారు తమ పార్టీలోకి చేరడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వర్ధన్నపేట నియోజకవర్గ నేతలంతా ఒక తీర్మానం చేసుకున్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## చికిత్స పొందుతున్న ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్

- పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



వరంగల్, ఫిబ్రవరి 22(జర్నలిస్ట్ వార్త): ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ఇటీవల కారు ప్రమాదంలో గాయపడ్డారు. చికిత్స నిమిత్తం హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో చేరారు. గురువారం సమాచారం తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు ఆసుపత్రిని చేసుకుని చికిత్స పొందుతున్న ఎమ్మెల్యేని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్లతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను గూర్చి అడిగి తెలుసుకున్నారు. జరిగిన ప్రమాదంలో గాయపడిన ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ త్వరలోనే కోలుకుంటారని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులు, సహచరులు ఏ మాత్రం అధైర్య పడవద్దన్నారు. త్వరలోనే ఆయన గాయాల నుంచి కోలుకొని ప్రజా జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- కొడకండ్ల ఎస్సై శ్రావణ్ కుమార్




కొడకండ్ల, ఫిబ్రవరి 22(జర్నలిస్ట్ వార్త): కొడకండ్ల మండల పరిధిలోని గ్రామల వారీగా ప్రధాన రహదారులపై ప్రయాణికులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని గురువారం ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సూచన మేరకు మేడారం జాతరకు వెళ్లే ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కారు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని తెలిపారు. ఏ వాహనదారులైనా సరే ప్రయాణం చేస్తున్న క్రమంలో మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. ప్రయాణిస్తున్న సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. జాతరకు వెళ్ళే ప్రతీ వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరుతూ జాతీయ రహదారులపై ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామని చెప్పారు. పదే పదే ప్రజా పరిరక్షణకోసం పోలీసులు సూచిస్తున్న నిబంధనలు పాటించి, వనదేవతల దర్శనానికి వెళ్లి తమ కుటుంబ సభ్యులతో ఇళ్లల్లోకి సురక్షితంగా చేరుకోవాలని ఆకాంక్షించారు.

### బీటీరోడ్డు పనులు ప్రారంభించిన

# పాలకుర్తి ఎమ్మెల్యే



రాయపర్తి, ఫిబ్రవరి 22(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం గన్నారం, తిరుమలాయపల్లి గ్రామాల్లో గురువారం బీటీరోడ్డు పనులను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుమలాయపల్లి గ్రామంలోని కస్తూర్బా వసతి గృహాన్ని సందర్శించి, విద్యార్థుల సౌకర్యాలు పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి కల్పిస్తుందన్నారు. పాఠశాలల్లో ఎలాంటి అవసరాలు ఉన్న నేరుగా వారిని సంప్రదించవలసిందిగా కోరారు. వారికి సాధ్యమైనంతవరకు పాఠశాలలకు తగిన సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, యూత్ నాయకులు ప్రవీణ్, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, సరికొండ కృష్ణారెడ్డి, గజవెల్లి రామశేఖర్, చిర్ర మల్లయ్య, గుగులోత్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి, ఫిబ్రవరి 22(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం సన్నూరు గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పనులను పరిశీలించడానికి గురువారం పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాడ్ల యశస్విని రెడ్డి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. వారి వెంట పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాడ్ల ఝాన్సీరెడ్డి, బ్లాక్ ప్రెసిడెంట్ హామ్యా నాయక్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు పెద్దగాని సోమయ్య, మండల నాయకులు తిరుపతి రెడ్డి, నిరంజన్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, గబ్బేట బాబు, ఇల్లందుల భగవాన్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ



రాయపర్తి, ఫిబ్రవరి 22(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండల పరిధిలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన పోగుల కొండ సోమక్క, బరహన్ పల్లి గ్రామానికి చెందిన బుచ్చిరెడ్డి, మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సినియర్ నాయకులు గూడెల్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ పరామర్శలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మునావత్ నర్సింహా నాయక్, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,
జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, రైతుబందు మండల అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపిటిసి ఐత రాంచందర్, బిఆర్ఎస్ నాయకులు గబ్బేట బాబు, ఎండి నయీం, రామారావు, ఎండి ఉస్మాన్, యాదవరెడ్డి, ముద్రబోయిన సుధాకర్, నర్సింహా మూర్తి, ఐత కుమార్, గురునాధం, సంతోష్, అశ్రఫ్ పాషా, సతీష్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి, ఫిబ్రవరి 22(జర్నలిస్ట్ వార్త): భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు.గురువారం నియోజకవర్గంలోని గణపురం మండలం బుద్దారం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్ అధికారులతో కలిసి పనులను పర్యవేక్షించారు. చేస్తున్న అభివృద్ధి పనులు నాణ్యతతో నిర్వహించా లని ఆదేశించారు. అభివృద్ధి పనుల నిమిత్తం సంబంధిత అధికారులకు పలు సలహాలు సూచనలు అందించారు. వారి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

